క్లుప్తంగా

కోళ్లఫారానికి మిషన్ భగీరథ నీళ్లు.. నిలిపివేత



సాక్షి ఎఫెక్ట్..

నల్లబెల్లి : మండలంలోని రేలకుంట శివారులో దూళ్లపల్లి రవీందర్‌రావు తన కోళ్ల ఫారానికి అక్రమంగా వినియోగించుకుంటున్న మిషన్ భగీరథ పథకం నీటిని అధికారులు నిలిపివేశారు. ఈనెల 12న సాక్షిలో 'కోళ్లఫారానికి మిషన్ భగీరథ నీళ్లు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమంగా వినియోగించున్న నీటి సరఫరాను ఎంపీఓ కూచన ప్రకాశ్ శనివారం నిలిపివేశారు. సాయిరెడ్డిపల్లిలో నీటి ఎద్దడి నివారించేందుకు గ్రామంలో బోర్‌లో మోటారు బిగించి వాటర్ ట్యాంక్‌కు ఎక్కించి నీటి సరఫరా చేశారు. ఎంపీఓ ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి సరస్వతిలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



రాయపర్తి : సైన్స్ ఫెయిర్ వికసిత్ భారత్ జవహర్ నవోదయ డ్రాయింగ్ పోటీలో మండలంలోని కొండాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కనుకుంట్ల హర్షిణి ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ విషయాన్ని హర్షిణి తండ్రి సంతోశ్‌కుమార్ మీడియాకు శనివారం వెల్లడించారు. హర్షిణిని గ్రామస్తులు అభినందించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



వర్ధన్నపేట : వరంగల్‌కు చెందిన హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి సొరం హర్షవర్ధన్ ఫిబ్రవరిలో పోగొట్టుకున్న సుమారు రూ.40 వేల విలువైన శాంసంగ్ స్మార్ట్ సెల్‌ఫోన్‌ను ఎస్సై ప్రవీణ్‌కుమార్ శనివారం దొరక్కబట్టి అప్పగించారు. తన సెల్‌ఫోన్ పోయిందంటూ హర్షవర్ధన్ మార్చి 11న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫోన్‌ను గుర్తించి ఈనెల 18న స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌కు ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఫోన్ అప్పగించారు.

నివాళి



నర్సంపేట : పట్టణంలోని 14వ వార్డుకు చెందిన బొల్లం నర్సయ్య శనివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సాంబయ్య, నాయకులు లక్కర్సు రమేశ్, కొయ్యడి సంపత్, గిరగాని రమేశ్, బైరి మురళి, దండెం రతన్‌కుమార్, రామగోని శ్రీనివాస్, పొన్నం నర్సింహారెడ్డి, దేవండ్ల రాంబాబు, పిన్నింటి కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్‌కు చెందిన చెరుకు కొమ్మాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేశ్, యూత్ అధ్యక్షుడు బండి హరీశ్, బండి బాలరాజు, తదితరులు బాధిత కుటుంబానికి రూ.3500 సాయం అందజేశారు. తొలుత కొమ్మాలు కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఊరుకొండ లింగస్వామి, ఐత తిరుపతి, శంకర్, స్వామి, రామ్మోహన్, మహేశ్, సదయ్య, యాకయ్య, రమేశ్, భిక్షపతి పాల్గొన్నారు.

వడ్లకొండలో..

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండకు చెందిన ఊరుగొండ బక్కయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్ శనివారం వెయ్యి రూపాయల నగదుతోపాటు 50 కేజీల బియ్యం సాయంగా అందజేశారు. తొలుత బక్కయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు పట్టాపురం వెంకట్‌రాజ్, దాడి సదానందం, వల్లందాసు చిన్న రంగయ్య, జుట్టుకొండ కోటి, కన్నె సాంబయ్య, పాడిశెట్టి దేవేందర్, మద్దెబోయిన రాజయ్య, గుర్రాల సదానందం, చందసాని అశోక్, మచ్చర్ల సందీప్, దేవేందర్, జుట్టుకొండ నాగయ్య, కొంగ యాకయ్య, మహ్మద్ యాకుబ్‌పాషా, మార్త కృష్ణ, దాడి వినయ్, బైరి మహేశ్ పాల్గొన్నారు.

చేపల కోసం చెరువు ఖాళీ

లబోదిబోమంటున్న రైతన్నలు

- చెరువు ఎండి, పొలాల్లోని మట్టి కొట్టుకుపోతున్న దుస్థితి
- వర్షాలు కురవకపోతే మత్స్యకారుల జీవితాలూ అగమ్యగోచరమే..



ఖాళీ అవుతున్న రామచంద్రుని చెరువు

రాయపర్తి : చెరువులోని చేపల కోసం లీజుకు తీసుకున్న వ్యక్తి చెరువులోని నీళ్లు ఖాళీ చేస్తుండడంతో రామచంద్రుని చెరువు ఎండిపోవడంతోపాటు దిగువ ప్రాంతాల్లోని రైతుల పంటపొలాల్లోని మట్టి కొట్టుకుపోతోంది. ఈ క్రమంలో రైతులు లబోదిబోమంటున్నారు. మత్స్యకారుల నుంచి రెండేళ్లపాటు లీజుకు తీసుకున్న మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన కత్తి దస్తగిరికు కొందరు వత్తాసు పలుకుతుండడంతో నీళ్లన్నీ ఇష్టారీతిన ఖాళీ చేస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఆలస్యంగా వర్షాలు కురిసిస్తే చెరువుపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతుల పరిస్థితి సైతం అగమ్య గోచరమేనన్నది జగమెరిగిన సత్యం. ఆ చెరువుకు అనుసంధానంగా 200 నుంచి 300 ఎకరాల ఆయకట్టు ఆధారపడి ఉంది. గతంలో సైతం నీళ్లు తీయడంతో పంట పొలాలు కొట్టుకుపోయి రైతులు భారీగా నష్టపోయారు. రైతులు చెరువు తూము బంద్ చేసేందుకు వెళ్లగా గేటు విరిగిపోయి ఉండగా వర్షాలు పడినా చెరువులో నీళ్లు ఉండడం కష్టతరమేనన్న విషయం తెలిసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దస్తగిరే తూము గేట్‌ను విరగ్గొట్టి ఉంటాడన్న విమర్శలు వినవస్తున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి తూము గేట్ విరగ్గొట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకుని చెరువును కాపాడడంతోపాటు పంటలకు నీళ్లందేలా చూడాలని రైతన్నలు కోరుతున్నారు.

చెరువు కింది పొలం కొట్టుకుపోయింది



చెరువుపై ఆధారపడి వరి పొలం వేశా. ఎక్కువ మొత్తంలో నీళ్లు వదలడంతో పొలం మొత్తం కొట్టుకుపోయింది. చెరువులోని నీళ్లు మొత్తం తీసేస్తున్నారు. సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి. మా బతుకులు ఆగమయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వం, అధికారులు స్పందించాలి.

–చెవ్వ సతీశ్, రైతు



తూము నుంచి దిగువ ప్రాంతానికి పోతున్న నీరు

ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇష్టారీతిన కోతలు



రైతులతో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు, నాయకులు

ఖానాపురం : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోలులో ఇష్టారీతిన కోతలు పెడుతున్న దుస్థితి నెలకొందని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య తెలిపారు. మండలంలోని మనుబోతులగడ్డ, బండమీది మామిడితండాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆ పార్టీ బృందం శనివారం సందర్శించి పరిశీలించింది. అనంతరం ఎంపీపీ ప్రకాశ్‌రావు, మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత విధానాలతో రైతులకు తీరని నష్టం కలుగుతోందని చెప్పారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 1010 రకం ధాన్యాన్ని 'ఏ' గ్రేడ్ కింద కొనుగోలు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అదే రకం ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కింద విక్రయిస్తున్న పరిస్థితి దాపురించిందని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. తరుగు పేరుతో మిల్లర్లు రైతులను ముంచుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. పాకాల ఆయకట్టు కింద ఎక్కడి ధాన్యం అక్కడే ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు విధానాలపై రైతులు, ప్రజలు తిరగబడక తప్పదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, నాయకులు తేజావత్ బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

బొట్ల నాగరాజుకు 'గురు పురస్కార్'



అవార్డు అందుకుంటున్న నాగరాజు

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ గురుస్వామి బొట్ల నాగరాజుకు అరుదైన గౌరవం దక్కింది. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో ఏటా అయ్యప్పస్వామి ధర్మప్రచారం, పూజా కార్యక్రమాల్లో పాల్గొనే గురుస్వాములకు ఉత్తమ గురుస్వామి పురస్కార్ అందించడం ఆనవాయితీ. ఈ క్రమంలో నాగరాజుకు ఉత్తమ అయ్యప్పగా గుర్తిస్తూ గురు పురస్కార్ అవార్డు దక్కడం నర్సంపేట అయ్యప్ప స్వామి ఆలయానికి వన్నె తెచ్చింది. ఇటీవల కేరళ శబరిమలై అయ్యప్పస్వామి సన్నిధానంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమలరావు చేతుల మీదుగా నర్సంపేట ఆలయ ప్రధాన అర్చకుడు దేవీశ్ మిశ్రా, ఆలయ ఇన్‌చార్జ్ రాము సమక్షంలో నాగరాజు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. 33 ఏళ్లుగా అయ్యప్పస్వామి దీక్ష తీసుకుంటూ అనేక రకాల పూజలు చేశానని చెప్పారు. హిందూ ధర్మాన్ని ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు. దీక్షలో భాగంగా 2007లో నర్సంపేట అయ్యప్ప ఆలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ రామాంజనేయులు గుప్తా సహకారం, గురుస్వాములు బ్రహ్మశ్రీ వెంకటేశ్ శర్మ, పురుషోత్తమచార్యులు, గురు పద్మనాభన్ నంబూద్రి గురు బలంతో నారికేళ గురుస్వామిగా యాత్ర చేపట్టానని తెలిపారు. అయ్యప్పస్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ట్రస్ట్ కమిటీ సభ్యుల సహకారం, తోటి ఆలయ గురుస్వాములు సంజీవరావు, యాదగిరి, అనిల్, రాయసాబ్, అంకూస్‌గౌడ్ దీక్ష, సేవలో తన వెన్నంటి ఉన్నారని చెప్పారు. తన శిష్య బృందం కిరణ్‌గౌడ్, కందుల శ్రీనివాస్‌గౌడ్ గురుస్వాములు ప్రోత్సాహం అందించి పడిపూజలో భజనలతో అండగా నిలిచారని చెప్పారు. ఈ ప్రాంత శిష్య బృందం, భక్తుల సహకారంతో తుది శ్వాస ఉన్నంత వరకు అయ్యప్పస్వామికి సేవ చేస్తానని తెలిపారు.

ధాన్యం ఆరబోతలో రైతన్నకు తిప్పలు

- రహదారులపై ఆధారపడాల్సిన దుస్థితి



రోడ్డు పక్కన రైతులు ఆరబోసిన ధాన్యం

ఖానాపురం : కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ఆరబోసుకోవడంలో రైతన్నకు తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేయకపోవడంతో రహదారులనే ఎంచుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉండడం గమనార్హం

ధాన్యాగార కేంద్రంగా గుర్తింపు పొందిన పాకాల ఆయకట్టు కింద యాసంగిలో అత్యధికంగా వరి పంట సాగు అవుతోంది. పంటలు చేతికందగా రైతన్నకు అకాల వర్షాల భయం పట్టుకుంది. దీంతో ఆయకట్టు కింద రైతులు కోతలను మరింత ముమ్మరం చేసారు. కోతల తర్వాత ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టుకోవడానికి సరైన వసతులు లేకపోవడంతో రోడ్లపైకి చేరుతున్న పరిస్థితి నెలకొంది. ప్రధానంగా ఖానాపురం నుంచి మంగళవారిపేట వరకు ఉన్న జాతీయ రహదారిపైకి ధాన్యాన్ని తీసుకొస్తున్నారు. పంట పొలాల్లో ధాన్యం ఆరబెట్టుకుంటే వర్షాలకు మళ్లీ బయటకు రాలేమన్న బాధ రైతుల్లో కనపడుతోంది. పొలంలో కాకుండా మరెక్కడైనా ఆరబెట్టుకోవడానికి వసతులు లేవు. ఈ క్రమంలో రైతులు చేసేదేమీ లేక జాతీయ రహదారిపైనే ధాన్యాన్ని నేర్పుకుంటున్నారు. రోడ్డు పక్కన ఆరబెట్టుకునే సమయంలో కొంత మంది రైతులు హైవే మీద రోడ్డు మధ్య వరకు నేర్పుతున్నారు. ధాన్యాన్ని ఆరబెట్టే సమయంలో ధాన్యపు రాశుల మీదకు వాహనాలు రాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ధాన్యానికి అడ్డుగా రాళ్లు పెడుతున్నారు. ఈ పరిస్థితుల్లో రాత్రి వేళల్లో ప్రయాణాలు సాగించే వాహనదారులు వాటిని గమనించకుండా ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలోని బుధరావుపేట శివారులో గతంలో ధాన్యపు రాశులకు అడ్డుగా రాళ్లను పెట్టడంతో ప్రమాదానికి గురై ఒకరు మృతి చెందిన విషయం తెలిసిందే. పలువురు వాహనదారులు ధాన్యపు రాశులను తగిలి, రాశుల్లోకి వెళ్లి కిందపడిపోయి ప్రమాదాల బారిన పడిన ఘటనలూ కోకొల్లలు. ఇకనైనా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునే దిశగా అవసరమైన సదుపాయాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రమాదాలు జరగకుండా రోడ్డు మధ్యలోకి ధాన్యపు రాశులు రాకుండా, రాళ్లు అడ్డుగా లేకుండా ఎరువు రంగుతో కూడిన గుర్తుపు పెట్టుకోవడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వాహనదారులు వ్యాఖ్యానిస్తున్నారు.

పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలి



దుగ్గొండి : మాట్లాడుతున్న వైస్ చైర్మన్ శ్రీనివాస్



నెక్కొండ : మాట్లాడుతున్న ఎంపీపీ రమేశ్

దుగ్గొండి : ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని జెడ్పీ పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఆకాంక్షించారు. మండలంలోని గిర్నిబావిలో మండల ఎన్నికల ఇన్‌చార్జ్ శానబోయిన రాజ్‌కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి బాట పట్టగా ఎమ్మెల్యేగా సుదర్శన్‌రెడ్డి నర్సంపేటను అభివృద్ధిలో పరుగులు పెట్టించారని చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చడానికి అర్హులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు గుండెకారి రంగారావు, నాగరబోయిన మోహన్, అంబీరు రమేశ్, పొగాకు బాలకృష్ణ, సాయికుమార్, మడతలపాటి కుమార్, అన్వేశ్, చాంద్ పాషా, శ్రీకాంత్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

నెక్కొండ : పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని ఎంపీపీ జాటోతు రమేశ్‌నాయక్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సూచించారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని ఆకాంక్షించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమారెడ్డి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, నాయకులు కొమ్ము రమేశ్‌యాదవ్, తాటిపెల్లి శివకుమార్, దొనికెన సారంగపాణి, బొల్లెబోయిన వీరస్వామి, వాగ్యానాయక్, పాడిశెట్టి సత్యం పాల్గొన్నారు.

8న జాతీయ లోక్ అదాలత్



వరంగల్ లీగల్: వరంగల్ జిల్లా కోర్టు, నర్సంపేట మండల కోర్టులో జూన్ 8న వేర్వేరుగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత తెలిపారు. కక్షిదారులు తమ వీలును బట్టి కేసులను రాజీ కుదుర్చుకోవాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. శనివారం వరంగల్ జిల్లా కోర్టులో జరిగిన సమావేశంలో జడ్జి ప్రేమలత మాట్లాడుతూ.. రాజీ మార్గం ద్వారా క్రిమినల్, సివిల్, భూ తగాదాలు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్, వివాహ, కుటుంబ తగాదాలు, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ, కన్జూమర్ ఫోరమ్, ట్రాఫిక్ ఈచాలన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు హాజరై తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో గుర్తించబడిన కేసుల్లో మొత్తం 829 రాజీపడదగు పెండింగ్ కేసుల్లోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని, వీటిలో క్రిమినల్–719, ఎన్ఐ యాక్ట్14, ఎంఏసీటీ 47, అదర్ సివిల్ 49, ప్రీ లిటిగేషన్ ఎలక్ట్రిసిటీ కేసులు 800, బ్యాంకు కేసులు 150, బీఎస్ఎన్ఎల్ కేసులు 301 ఉన్నట్లు తెలిపారు. కక్షిదారులు వీలును బట్టి తమ కేసులను ఈనెల 14 నుంచి జూన్ 7 సాయంత్రం 5గంటల్లోపు ఏ రోజైనా రాజీ కుదుర్చుకునేలా లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రీ లోక్ అదాలత్‌లో ప్రీ లిటిగేషన్ కేసులు, రాజీ పడదగు కేసులను ఇరుపక్షాల అంగీకరంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈజాతీయ లోక్ అదాలత్, ప్రీలోక్ అదాలత్‌పై సలహాలు, సందేహాలకు, న్యాయ సహాయం కోసం న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించాలని, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

కనుల పండువగా గరుడ హోమం



గరుడ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

నర్సంపేట : పట్టణంలోని ద్వారకపేటలోని శ్రీవేణుగోపాల వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మూడో రోజు ఆలయ కమిటీ చైర్మన్ గంధం నరేంద్రగుప్తా ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధరాచార్యుల నిర్వహణలో నిత్యావిధి, నిత్య హోమం, గరుడ దివాసం, ధ్వజారోహణం, గరుడ హోమం, బలిహరణం కైంకర్య పూజలు కనుల పండువగా నిర్వహించారు. గంధం లక్ష్మి వీరభద్రయ్య, గంధం హేమలత భిక్షపతి, గాండ్లోజు సుభద్ర రాజమౌళి, తాటికొండ లావణ్య కిరణ్, శింగిరికొండ అరుణ రాంరాజ్, మోతి నీరజ నరేందర్‌రెడ్డి, బోనాల రజిత భిక్షపతి, మోతె సవిత భూపాల్‌రెడ్డి, మోతె హైమావతి ఇంద్రసేనారెడ్డి, పాపాని ఉమ శ్రీనివాస్ పూజలో పాల్గొనగా సంతాన ప్రాప్తి నిమిత్తం 10 మంది మహిళలు పలు గ్రామాల నుంచి ఆలయ ధ్వజ స్తంభం ఎదుట గరుడ హోమం పటానికి పూజ చేశారు. అనంతరం సుమారు వెయ్యి మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు వరంగల్, హనుమకొండ, హైదరాబాద్, బెంగుళూరు, తదితర ప్రాంతాల నుంచి భక్తులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పూజారులు ఆరుట్ల గోపాలాచార్యులు, కొండపాక నారాయణచార్యులు, కొండపాక శ్రీనివాసచార్యులు, వెంకటరమణాచార్యులు, మడింగంటి గిరిధరాచార్యులు శ్రీరాం ప్రణవ్, ఆరుట్ల రాజాచార్యులు, ఆరుట్ల పురుషోత్తమాచార్యులు, వేణు పూజా విధానాలను అభినందించారు. కార్యక్రమంలో బూరుగు సాంబయ్యగౌడ్, మోతె నరేందర్‌రెడ్డి, గాండ్లోజు భాస్కరాచారి, నంద్యాల సురేశ్‌రెడ్డి, పాపని వేణు, గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, యాదుగురి జగన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మంగారి ఆరాధనోత్సవం



గీసుకొండ : పూజ చేస్తున్న అర్చకులు, భక్తులు



సంగెంలో..

గీసుకొండ : మండల కేంద్రంలోని శ్రీ మద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బ్రహ్మంగారి 331వ ఆరాధన మహోత్సవాలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బాలోజు రమేశ్ ఆచార్యులు, బిజ్జంకి భిక్షపతి దైవజ్ఞ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, పూజ, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. మహోత్సవాలకు మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మలు తాటికొండ మల్లేశం, గురుమూర్తి, వెంకటేశ్వర్లు, వీరాచారి, కృష్ణమూర్తి నరేందర్, సుధాకర్, కర్ణకంటి సత్యనారాయణ, చంద్రాచారి, రామ్మూర్తి, గణేశ్, కోటి, వంశీ, వంగల రాంబాబు, చిట్టిమళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలోని ఆలయంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు వేమునూరి రాజలింగం, అధ్యక్షుడు తాటికొండ కిష్టయ్య ఆధ్వర్యంలో గ్రామ దేవత బొడ్రాయి వద్ద మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణులు వీరాచారి, వినయ్, విజయ్, కుమారస్వామి, సదానందం, రాజేంద్రప్రసాద్, శ్రీను, శ్రీదర్, ఓంకార్, ఎంపీపీ కళావతి, ఎంపీటీసీ మల్లయ్య, నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎఫ్‌ఏకు గాయాలు

చెన్నారావుపేట : మండలంలోని జీడిగడ్డ తండాకు చెందిన ఉప్పరపల్లి ఉపాధి హామీ పథకం ఫీల్డ్ ఆఫీసర్ (ఎఫ్ఏ) గుగులోతు రమేశ్ ద్విచక్ర వాహనంపై ఎంపీడీఓ కార్యాలయానికి శనివారం వస్తుండగా కోనాపురం శివారులో వెనుకాల నుంచి వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో గాయాల పాలయ్యాడు. స్థానికులు ఆయన్ను చికిత్స నిమిత్తం హనుమకొండలోని గార్డియన్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

తీన్మార్ మల్లన్న గెలుపునకు కృషి చేయాలి

వర్ధన్నపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ శ్రేణులకు సూచించారు. పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈనెల 27న జరగనున్న వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభ్రదులను కోరారు. వర్ధన్నపేట మండలంలో 1777 మంది పట్టభద్రులకు ఓటు ఉందని చెప్పారు. సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండెబోయిన స్వామి, అధికార ప్రతినిధి బర్ల సహదేవ్, నాయకులు నరుకుడు వెంకటయ్య, మహ్మద్ అప్సర్, సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, గుజ్జ రవీందర్ రెడ్డి, చిదురాల కుమారస్వామి, షబ్బీర్, అన్వర్, శ్రీనివాస్, సదానందం, గంగాధర్ రావు, మల్లయ్య, పాక సుజాత, లింగం రజిత తదితరులు పాల్గొన్నారు.